ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 10.04.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 2008 ముంబై ఉగ్రదాడుల నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి తీసుకురావడం మోదీ ప్రభుత్వ దౌత్య ప్రయత్నాలకు గొప్ప విజయమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు.

2. మహావీర్ జయంతిని ఈరోజు దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

3. ఢిల్లీలో ఆరున్నర లక్షల కుటుంబాలకు లబ్ది కలిగించే ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన ఈరోజు ప్రారంభమవుతుంది.

4. 2028 లాస్ ఏంజెల్స్ క్రీడోత్సవాల్లో మొదటిసారిగా టి-20 క్రికెట్ ను ప్రవేశపెడుతున్నట్లు అంతర్జాతీయ ఒలంపిక్ కార్యనిర్వాహక మండలి తెలిపింది.

**AMIT SHAH**

2008 ముంబై ఉగ్రదాడుల నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి తీసుకురావడం మోదీ ప్రభుత్వ దౌత్య ప్రయత్నాలకు గొప్ప విజయమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. భారత ప్రజలకు కీడు చేసిన వారందరిని వెనక్కి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. తహవూర్ రాణా మన దేశ న్యాయస్థానాలలో విచారణలు ఎదుర్కొనేలా చేయడం మన దేశం సాధించిన గొప్ప విజయమని అమిత్ షా ఒక ప్రైవేట్ టివి ఛానెల్ లో మాట్లాడుతూ తెలిపారు.

**అమిత్ షా బైట్**

NSD

**HOME MINISTRY – RANA**

నవంబర్ 26 ముంబై ఉగ్రదాడి నిందితుడు తహవూర్ రాణా కేసుకు సంబంధించిన విచారణ, ఇతర అంశాలు పర్యవేక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం న్యాయవాది నరేందర్ మన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించింది. నరేందర్ మన్ ను జాతీయ భద్రతా సంస్థ తరుపున ఢిల్లీలోని NIA ప్రత్యేక న్యాయస్థానం ముందు, అప్పిలేట్ న్యాయస్థానాల ముందు ఈ కేసు వాధించేందుకు నియమిస్తున్నట్లు కేంద్ర హోం శాఖ జారీ చేసిన గెజిట్ లో తెలిపింది. ఈ నియామకం మూడేళ్ల పాటు అమలులో ఉంటుంది. తహవూర్ రాణా ఈరోజు భారత్ చేరుకునే అవకాశం ఉన్న నేపధ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. తనను భారత్ కు పంపవద్దని రాణా అమెరికా సుప్రీంకోర్టులో వేసిన చివరి అభ్యర్ధన తిరస్కరణకు గురికావడంతో ఆయనను భారత్ తీసుకువస్తున్నారు.

NSD

**GLOBAL TECHNOLOGY SUMMIT**

9వ గ్లోబల్ టెక్నాలజీ సమ్మిట్ జీటిఎస్ నేటి నుంచి కొత్త ఢిల్లీలో జరుగుతుంది. సమ్మిళిత అభివృద్ధి, డిజిటల్ పాలన పటిష్టత, సరిహద్దు సహకార విస్తరణకు  అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం అనేది సమ్మిట్ కు ఈ సంవత్సరపు ఇతివృత్తంగా ఎంచుకున్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న సాంకేతిక సవాళ్లు, అవకాశాల గురించి 40 దేశాలకు చెందిన సుమారు 150 మందికి పైగా నిపుణులు ప్రసంగాలు చేస్తారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో ప్రత్యేకించి కొత్త తరానికి కూడా మాట్లాడే అవకాశం ఇస్తారు.

NSD

**MAHA-MAHAVIR JAYANTI**

మహావీరుని 2623 వ జయంతిని ఈరోజు భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. 24వ జైన తీర్థంకరుడైన భగవాన్ మహావీరుని జయంతికి గొప్ప

ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యం ఉందని జైన మతస్థులు భావిస్తారు. ఈ సందర్భంగా మహా వీరుని విగ్రహాన్ని అలంకరించిన రథంపై ఊరేగిస్తూ భక్తి గీతాలు ఆలపిస్తారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ జైనులకు మహావీర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. భగవాన్ మహావీరుడు అహింసా పరోమధర్మ సందేశాన్ని అందించి మానవాళికి అహింస, కరుణలతో కూడిన నూతన మార్గాన్ని చూపారని రాష్ట్రపతి తమ సందేశంలో వివరించారు. ఉప రాష్ట్రపతి తమ సందేశంలో మహావీరుని బోధనలు సామరస్య ప్రపంచానికి దారి చూపుతాయని తెలిపారు. సకల జీవుల పట్ల సమానత్వ భావం, అందరి యెడల గౌరవం ముఖ్యమైన అంశాలని, అవి నేటి ప్రపంచానికి ఎంతో వర్తిస్తాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు మహావీర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ... ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అసంఖ్యాక ప్రజావళికి మహావీరుని సిద్ధాంతాలు బలాన్నిస్తాయని అన్నారు. మహావీరుని బోధనలను జైనులు పరిరక్షించి వాటికి ప్రాచుర్యం కల్పిస్తున్నారని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమంలో తెలిపారు. గత సంవత్సరం ప్రభుత్వం ప్రాకృత భాషకు ప్రాచీన భాషా హోదా కల్పించిందని గుర్తు చేశారు.

NSD

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

## ASHWINI VAISHNAW NEW AADHAAR

2023 నాటి ప్రజల వ్యక్తిగత సమాచార రక్షణ చట్టాన్ని అనుసరించి ఆధార్ చట్టాన్ని తీర్చిదిద్దుతున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార, సాంకేతిక పరిజ్ఞాన శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఆధార్ చట్టం రూపొందించినప్పుడు న్యాయపరంగా పలు అంతరాలున్నాయని, ఇప్పుడు వాటన్నింటిని తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు.

**సౌండ్ బైట్ ... వైష్ణవ్**

NSD

**REV. DELHI - AYUSHMAN CARD**

ఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన ఈరోజు ప్రారంభమవుతుంది. లబ్దిదారు కుటుంబానికి యేటా 5 లక్షల రూపాయల విలువైన ఉచిత ఆరోగ్య సౌకర్యం ఈ పథకం ద్వారా లభిస్తోంది. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఈ పథకం ప్రారంభోత్సవంలో పాల్గొని లబ్దిదారులకు ఆయుష్మాన్ కార్డులు పంపిణి చేస్తారు. దేశంలో ఈ పథకంలో చేరిన రాష్ట్రాల్లో ఢిల్లీ 35వది. దేశ రాజధానిలో 6 లక్షల 50 వేల కుటుంబాలకు పైగా ఈ పథకం వల్ల లబ్ది పొందుతారు. ఆర్థిక, సామాజిక స్థాయితో సంబంధం లేకుండా 70 ఏళ్లు పైబడిన వారందరికి ఈ పథకం వర్తిస్తుంది.

NSD

**YEMEN VP - HOUTHIS**

హౌతీ మిలిటెంట్ల దాడుల ముప్పును ఎదుర్కొనేందుకు తమ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని యెమన్ ప్రెసిడెన్షియల్ లీడర్ షిప్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు తారీఖ్ సలేహ్ అంతర్జాతీయ సమాజానికి విజ్ఞప్తి చేశారు. యెమన్ లోని అమెరికా రాయబారి స్టీఫెన్ ఫగిన్ తో జరిపిన వీడియో సమావేశంలో ఈ మేరకు ఆయన కోరారు. యెమన్ ను ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ శ్రేణులు తమ కార్యకలాపాలకు కేంద్రంగా వినియోగించుకుంటున్నాయని సలేహ్ తెలిపారు. చట్టబద్ధమైన యెమన్ ప్రభుత్వానికి ప్రపంచం మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. యెమన్ ప్రెసిడెన్షియల్ లీడర్ షిప్ కౌన్సిల్ కు అమెరికా మద్దతును రాయబారి ఫగిన్ పునరుద్ఘాటించారు.

NSD

**TELANGANA - BJP PROGRAMME**

తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేటి నుంచి మూడు రోజుల పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు మురికివాడలు, గ్రామాలను సందర్శించి

ప్రజలతో మమేకమవుతారు. పార్టీ కార్యక్రమాలను గురించి ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో గావ్ ఛలో – బస్తీ ఛలో కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ప్రముఖ నాయకుల నేతృత్వంలో ప్రజలను కలుసుకుని కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను గురించి వివరిస్తారు. ఆరోగ్య కేంద్రాలు లేదా ఆలయాల్లో స్వచ్ఛత కార్యక్రమం చేపట్టడంతో పాటు పోలింగ్ కేంద్ర కమిటీ సమావేశాల్లో పాల్గొంటారు.

NSD

**CRICKET - LOS ANGELES OLYMPICS**

2028 లాస్ ఏంజెల్స్ క్రీడోత్సవాల క్రికెట్ లో టి-20 ఫార్మాట్ మ్యాచ్ లు ఉంటాయి. ఆరు చొప్పున మహిళలు, పురుషుల జట్లు పాల్గొంటాయి. అంతర్జాతీయ ఒలంపిక్ కమిటీ ఐఓసి కార్యనిర్వాహక మండలి నిన్న క్రీడల కార్యక్రమాన్ని, అథ్లెటిక్ కోటాలను ఆమోదించింది. 90 పురుషులు, మహిళల అథ్లెటిక్ కోటాలను అనుమతించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఒక్కో జట్టులో 15 మంది ఉండవచ్చు. అయితే లాంస్ ఏంజెల్స్ 2028 ఒలంపిక్స్ క్రికెట్ మ్యాచ్ లు జరిగే వేదికలను ఇంకా ఖరారు చేయలేదు. ఒలంపిక్స్ లో ఈసారి కొత్తగా ప్రవేశపెడుతున్న 5 క్రీడాంశాల్లో క్రికెట్ ఒకటి. కొత్తగా క్రికెట్ తో పాటు బేస్ బాల్ లేదా సాఫ్ట్ బాల్, ఫ్లాగ్ ఫుట్ బాల్, స్క్వాష్, ల్యాక్రోసి క్రీడాంశాల్లో పోటీలు జరుగుతాయి.

NSD

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

## AMIT SHAH

Union Home Minister Amit Shah has said that the extraditon of 2008 Mumbai terror attack accused Tahawwur Rana from the United States is a great success of the Modi government's diplomacy. He said, it is the responsibility of the government to bring back all those who have misbehaved with the people of India. Speaking on a private TV channel, Mr. Shah said, it is a great achievement for the country that Tahawwur Rana will face a trial in Indian

court.

**[S/B- AMIT SHAH- RANA - 19 SECS]**

**SHUKLA DP-I 10.04.12024**

**HOME MINISTRY - RANA**

Central government has appointed Narender Mann, Advocate as special public prosecutor for conducting trial and other matters in 26/11 Mumbai terror attack accused Tahawwur Rana case. In a gazette notification, Union Home Ministry said, Narender Mann has been appointed for conducting trial on behalf of the National Investigation Agency before the NIA Special Courts at Delhi and Appellate Courts, for a period of three years. The development comes as Tahawwur Rana is likely to arrive in India today. Rana is being brought to India after his final attempt to evade extradition failed, as US Supreme Court rejected his application.

**DIPENDRA/1041**

**PARAS::SUSHMA MP-I 10.04.2025**

**MAHA-MAHAVIR JAYANTI**

In Maharashtra, the 2623th birth anniversary of Mahavir Swami called Mahavir Jayanti, is being celebrated today with devotion and enthusiasm. Mahavir Jayanti holds a great spiritual and cultural significance for the Jain community as it commemorates the birth of Lord Mahavir, the 24th and last Tirthankara. One of the key highlights of Mahavir Jayanti is the Rath Yatra, where Lord Mahavir's idol is placed on a decorated chariot and taken out in a grand procession accompanied by devotional songs and chanting. It's a day to reflect on the Lord Mahavir's path of renunciation and self-discipline, and devotees mark the occasion with prayers, temple visits, charitable acts, and community service, aiming to live by his message of peace and spiritual awakening.

**<><><>BHAVANA GOKHALE, MUMBAI, MAIL, 0710 HRS**

**PARAS MP-I 10.04.2025**

**PREZ-VP- MAHAVIR JAYANTI**

President Droupadi Murmu and Vice President Jagdeep Dhankar have extended their greetings to the citizens, especially to the Jain community on the occasion of Mahavir Jayanti. In a message, the President said that Bhagwan Mahavir, the embodiment of non-violence and compassion, showed a new path to humanity through the message of Ahimsa Paramo Dharma that Non Violence is the supreme religion. She added that the festival holds the message to follow the path of spirituality and adopt the values of simplicity,

kindness and detachment from material possessions and desires.

Meanwhile, the Vice President in a message said, the eternal teachings of Lord Mahavir continue to illuminate our path towards a more compassionate and harmonious world. He added that Lord Mahavir's profound message of the equality of all living beings and respect for diverse viewpoints remains ever relevant in today's world.

**<><>AMAN/0729**

**PARAS DP-I 10.04.2025**

**PM- MAHAVIR JAYANTI**

Prime Minister Narendra Modi has extended his greetings to the citizens, especially to the Jain community on the occasion of Mahavir Jayanti. In a social media post, he said that the ideals of Lord Mahavira give strength to countless people all around the world. He added that his teachings have been beautifully preserved and popularised by the Jain community. Mr Modi said that Government is committed in fulfiling the vision of Bhagwan Mahavir. He stated that the previous year, government granted Prakrit the designation of Classical Language, a decision that garnered significant praise.

**<><>AMAN/0850**

**PARAS::JAIRAJ MP-I 10.04.2025**

**TELANGANA - BJP PROGRAMME**

In Telangana, BJP will be taking up a three-day people contact campaign in slums and villages as part of its Foundation Day celebrations starting from today. The 'Gaon Chalo, Basti Chalo' campaign aims at propagating the party's programmes among people. Party state General secretary K. Venkateshwarlu informed that the programme with the participation of top leaders will involve meeting at least 10 beneficiaries of the Central Welfare schemes in each area, take up Swacchata programme at any health centre or temple and hold booth committee meetings . The leaders will also be holding local meetings to understand the issues faced by citizens and prepare the ground for launching protests against the alleged anti-people policies of the Congress Government.

<><>**M. S. LAKSHMI/HYDERABAD/MAIL/0737 HRS.**

**ASHWINI VAISHNAW**

Electronics and Information Technology Minister Ashwini Vaishnaw has said that the new Aadhaar law will be harmonised with the Digital Personal Data Protection Act 2023, keeping user interest at the centre. He said that there were several gaps in the legal structure when the Aadhaar Act was enacted,

but today those gaps have been filled up.

**[S/B- ASHWINI-AADHAR - 30 SECS]**

**PARAS MP-I 10.04.2025**

**GLOBAL TECHNOLOGY SUMMIT**

The 9th edition of the Global Technology Summit-GTS 2025 will be held in New Delhi from today. The theme for this year's Summit is Sambhavna - meaning possibilities-and will explore how emerging technologies can drive inclusive growth, strengthen digital governance, and deepen cross-border partnerships. The three day summit will feature over 40 public sessions, including keynote addresses, ministerial conversations, expert panels, and strategic conversations. More than 150 speakers from over 40 countries will join discussions on the most pressing tech challenges and opportunities facing the world today. This year, the summit will also amplify the voices of the next generation. Through the GTS Young Ambassadors program, students and young professionals from across the country will contribute directly to policy conversations on digital futures, responsible AI, and global tech norms.

**<><>AMAN/0820**

**SHUKLA DP-I 10.04.12024**

**REV. DELHI - AYUSHMAN CARD**

Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojana will be launched in New Delhi today. The scheme will provide free health cover of five lakh rupees to each beneficiary family per year. Union Health Minister Jagat Prakash Nadda and Delhi Chief Minister Rekha Gupta will present on the occasion. During the event, they will distribute Ayushman Cards to the beneficiaries. Last week, the National Health Authority had signed an MoU with Delhi government to implement this scheme. Our correspondent reports that through this scheme, the out-of-pocket expenditure has declined from 62 per cent in 2014 to 38 per cent this year.

**(V/C - DIPENDRA/AMAN)**

***Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojana is the largest health assurance scheme in the world which aims at providing a health cover of five lakh rupees per family per year for secondary and tertiary care hospitalization. Delhi has become the***

***35th State and UT to implement this yojana. More than six lakh 50 thousand families in the national capital will be benefited through the scheme. All senior citizens aged 70 years and above, irrespective of their socio-economic status will also be benefitted. Under the scheme around 32 thousand government and private hospitals are empanelled and more than 40 crore Ayushman cards have been issued till date. With Dipendra Kumar, Aman Yadav, Akashvani News Delhi.***

During the event, an MOU will be signed between Ministry of Health and Family Welfare and Government of Delhi for rollout of Pradhan Mantri Ayushman Bharat Health Infrastructure Mission. The Scheme is a Centrally Sponsored Scheme, which was launched in 2021 to fill critical gaps in health infrastructure, surveillance and health research - spanning both the urban and rural areas.

**DIPENDRA/AMAN/1130**

**SHUKLA DP-II 10.04.2025**

**YEMEN VP - HOUTHIS**

In Yemen, Vice President of the Presidential Leadership Council (PLC), Tariq Saleh, has called on the international community to bolster support for the Yemeni government in countering threats posed by the Houthi militias. He made these remarks during a video meeting with U.S. Ambassador to Yemen, Steven Fagin. During the meeting, Saleh warned that Yemen is being used by Iran’s Revolutionary Guard Corps as a base for its activities. He stressed the need for the world to turn its concern into real support for Yemen’s legitimate government. On the other hand, Ambassador Fagin reaffirmed the United States’ support for the PLC and said the U.S. will continue targeting Houthi military operations until their threats to Red Sea maritime security stop. He also highlighted the importance of unity in facing Yemen’s ongoing security and humanitarian challenges.

**VISHNU/IANS/1044**

**SHUKLA DP-II 10.04.2025**

**CRICKET - LOS ANGELES OLYMPICS**

Cricket, at the Los Angeles 2028 Olympic Games, will be played in the T20 format, with six teams each competing in the Men’s and Women’s tournaments. The event programme and athlete quotas for LA 2028 were

approved yesterday by the Executive Board of the International Olympic Committee (IOC). The organisers announced that a total of 90 athlete quotas have been allocated for each gender, allowing each team to field a 15-member squad. However, the venues for the cricket matches at LA 28 are yet to be finalized. Cricket is one of the five new sports to feature at the upcoming Olympics. The IOC approved its inclusion two years ago, alongside baseball or softball, flag football, lacrosse (sixes), and squash.

**VISHNU/IANS/1007**